జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 19 | మార్చి | 2025 • పేజీలు : 3



## ముఖ్యమంత్రిని కలిసిన గుమ్మడి..



2 లో...




# బొగ్గు ఉత్పత్తిలో... ఇల్లందు ఏరియా పరుగులు

- 2024-25 వార్షిక లక్ష్యం 41.30 లక్షల టన్నులు
- ఈ నెల 17 వరకు 38,87,778 టన్నుల లక్ష్యం
- 40,99,274 లక్షల టన్నుల ఉత్పత్తి సాధన
- 105 శాతం ఉత్పత్తి
- జెకె 5 ఓసి మార్చి 17 వరకు 189 శాతం బొగ్గు ఉత్పత్తి
- బొగ్గు రవాణాలో అదే ఒరవడి
- సమిష్టి కృషి వల్లనే లక్ష్యాన్ని అదిగమించిన ఇల్లందు

**ఇల్లందు, మార్చి 18, ప్రజాజ్యోతి :** సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా బొగ్గు ఉత్పత్తిలోనూ పరుగులు పెడుతుంది. 2024–25 వార్షిక సంవత్సరానికి గాను సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు 41.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని కేటాయించడం జరిగింది. మార్చ్ 31 వరకు ఇల్లందు ఏరియా 41.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలి. కానీ మార్చి 17 వరకు 38,87,778 లక్ష్యానికి గానూ 40,99,274 టన్నులతో 105 శాతం ఉత్పత్తి సాధించింది. అదేవిధంగా ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఓసి కి మార్చి 31 వరకు 30 లక్షల టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించగా మార్చి 17 వరకు 28,66,667 లక్షల లక్ష్యానికి గాను 29,48,292 టన్నులతో 103 శాతం, జెకె 5 ఓసికి మార్చి 31 వరకు 6.30 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించగా మార్చి 17 వరకు 6.10 లక్షల టన్నులకు గాను 11,50,982 తన్నుల తో 189 శాతం ఉత్పత్తి సాధించింది. దీంతో ఇల్లందు ఏరియా జెకె 5 ఓసి ఉత్పత్తిలో

మిగతా 2 లో...



# మీ కృషి మీకు అద్భుతమైన ఫలితాలను తెస్తుంది...

- ఎస్ఎస్సీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన సింగరేణి సి అండ్ ఎండి ఎన్ బలరామ్ .

**కొత్తగూడెం సింగరేణి, మార్చి 18, ప్రజాజ్యోతి:** ఎస్ఎస్సీ బోర్డ్ పరీక్షలు 21 మార్చి 2025 నుండి 2 ఏప్రిల్ 2025 వరకు జరగనున్నాయి. సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఎన్. బలరామ్ ఎస్ఎస్సీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ జి. శ్రీనివాస్ సి అండ్ ఎండిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సి అండ్ ఎండి బలరామ్ మాట్లాడుతూ బోర్డు పరీక్షలు విజయానికి ఒక సోపానం దానికి మీ శాయశక్తులా కృషి చేయండి. మీ కృషి మీకు అద్భుతమైన ఫలితాలను తెస్తుంది. దృష్టి కేంద్రీకరించండి. సానుకూలంగా ఉండండి. మిమ్మల్ని మీరు నమ్ముకోండి. ప్రకాశవంతంగా , పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి మనస్సు స్పష్టత , ఆత్మవిశ్వాసం ఉండాలని కోరారు. కష్టపడి చదివే వారికి విజయం సిద్ధమై వారికే అనుకూలంగా ఉంటుందన్నారు. మీ ప్రయత్నాలు మీరు పొందవలసిన విజయంగా మారాలి. బోర్డు పరీక్షలు మరో సవాలు మాత్రమే దానిని ఆత్మవిశ్వాసంతో జయించండి. ఒత్తిడి , భయం లేకుండా మీ ఉత్తమ ప్రయత్నం చాలని అన్నారు.

# దారుణం.. మైనర్ బాలికపై యువకుడు అత్యాచారం

**టేకులపల్లి,మార్చి 18, ప్రజాజ్యోతి:** మైనర్ పై 24 సంవత్సరాల వ్యక్తి అత్యాచారం చేసిన సంఘటన భద్రిద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది . మండల పరిధిలోని ఓ గ్రామం లో సోమవారం రాత్రి మైనర్ బాలిక(13) పై అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు (24) మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి సమీప ఉన్న చెరువు కట్ట వద్దకు తీసుకెళ్లి ఆపై బాలికపై అత్యాచారం కు పాల్పడ్డాడు. స్థానికులు గమనించి ఆ యువకుడిని పట్టుకున్నారు.వెంటనే బాలిక కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో యువకుడి పై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని ఎస్సై తెలిపారు.

# గిరిజనుల పట్ల మర్యాదగా వ్యవహరించండి

- దేశంలో 12 కోట్ల గిరిజనులను అభివృద్ధి చేసేందుకే ఎస్టీ కమిషన్ ఏర్పడింది
- విద్యార్థులకు చదువుతోపాటు వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్
- పోడుపట్టాలు ఉన్న గిరిజన రైతులకు కరెంటు బోరు మోటర్లు అందిస్తాం
- బి రాహుల్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి.



**అశ్వారావుపేట, మార్చి 18, ప్రజాజ్యోతి:** దేశంలో 12 కోట్ల మంది గిరిజనులు నివసిస్తున్నారని వారిని అభివృద్ధి చేసేందుకు ఎస్టి కమిషన్ ను కేంద్ర ప్రభుత్వం నియమించిందని, మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి గిరిజనుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తే మిమ్మల్ని దైవ స్వరూపంగా చూస్తారని అధికారులకు ప్రతి ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తెలిపారు. మంగళవారం కావడి గుండ్ల, గాండ్లగూడెం కొండరెడ్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం కొండ ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు అడవులపై పూర్తి అధికారం ఉంటుందని అటవీ అధికారులు వారికి అడ్డు చెప్పవద్దని అన్నారు. అడవులలో దొరికే అటవీ ఫలాలను సేకరించుకునే హక్కు వారికి ఉంటుందన్నారు అటవీ చట్టంలో ఏమైనా లొసుగులు

మిగతా 2 లో...

# బొగ్గు ఉత్పత్తిలో ఇల్లందు ఏరియా పరుగులు

(మొదటి పేజీ తరువాయి...)

అగ్రభాగాన నిలిచిందని స్పష్టమవుతుంది. అదేవిధంగా రవాణాల సైతం ఇల్లందు ఏరియా పరుగులు పెడుతూనే ఉంది. వార్షిక సంవత్సరానికి 3.89 లక్షల టన్నుల బొగ్గు రవాణా లక్ష్యానికి గాను 4.10 లక్షల టన్నులతో 105 శాతం రవాణా చేయడం జరిగింది. సింగరేణి సంస్థ నిర్దేశించిన ప్రతి వార్షిక సంవత్సరంలో ఇల్లందు ఏరియా ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించి సింగరేణి వ్యాప్తంగా అగ్రభాగాన నిలవడం జరుగుతుంది. 2024-25 వార్షిక సంవత్సరానికి గాను సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు కేటాయించిన 41.30 లక్షల టన్నులకు గాను మరో 14 రోజుల గడువులో 2,42,222 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తే లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుంది. ఇట్టి పరిస్థితుల్లోనైనా వార్షికోత్సవ సంవత్సరం పూర్తి కాకముందే లక్ష్యాన్ని అధిగమించేందుకు అధికారులు, కార్మికులు



కృతనిత్యంతో ఉన్నారనేది వాస్తవం. ఇలా ప్రతి వార్షికోత్సవ సంవత్సరంలో లక్ష్యాన్ని ముందుగా అధిగమించడం ఇల్లందు ఏరియాకు అలవాటు అయిందని అందుకు తమ సమిష్టి సహకారం ఉందని అధికారులు, కార్మికులు పేర్కొంటున్నారు.

### 189 ఉత్పత్తి సాధించిన జెకె 5 ఓసి

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో జెకె 5 ఓసి ఉత్పత్తిలో కీలకంగా మారిందని చెప్పొచ్చు. 2024-25 వార్షిక సంవత్సరానికి గాను జెకె 5 ఓసికి 6.30 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను మార్చి 17 వరకు 189 శాతం ఉత్పత్తి సాధించి ఇల్లందు ఏరియాకు వెన్నుముకల నిలిచింది. కానీ జెకె 5 ఓసిలో బొగ్గు ఉత్పత్తి లేదని, నిక్షేపాలు తగ్గుముఖం పట్టాయని మార్చి 31 తో బందు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. జెకె 5 ఓసిలో పనిచేసే కార్మికులను సైతం ఇతర ఏరియాలకు బదిలీలు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. జెకె 5 ఓసి బంద్ అయితే ఇల్లందు ఏరియా కనుమరుగయ్యే పరిస్థితి ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ జెకె 5 ఓసి బంద్ కాకుండా చూడడంతో పాటు పూసపల్లి ప్రాజెక్టును త్వరితగతిన ప్రారంభించాలని అటు గుర్తింపు సంఘం, ఇటు ప్రాతినిధ్య సంఘం నిరంతరం కృషి చేయడం జరుగుతుందనేది వాస్తవం.

## ముఖ్యమంత్రిని కలిసిన గుమ్మడి..

**ఇల్లందు, మార్చి 18, ప్రజాజ్యోతి :** ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆధ్వర్యంలో ఇల్లందు అఖిలపక్ష నాయకులు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అసెంబ్లీ ఆవరణలో కలిసి వివిధ సమస్యలను వివరించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాలకు అందించాలని కోరారు. అదేవిధంగా ఇల్లందును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి కొమరారం, బోడు గ్రామపంచాయతీలను మండలాలుగా ఏర్పాటు చేయాలని కోరారు. గోదావరి నీటిని ఈ ప్రాంతాలకు తరలించకపోతే భవిష్యత్తులో నీటి సమస్య మరింత తీవ్రమవుతుందని తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి ఇరిగేషన్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు సమావేశమై చర్చించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, వైరా ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, డాక్టర్. మురళి నాయక్, డాక్టర్ . రామచంద్రు నాయక్, మాలోత్ రాందాస్ నాయక్, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## గిరిజనుల పట్ల మర్యాదగా వ్యవహరించండి

(మొదటి పేజీ తరువాయి...)

ఉంటే గిరిజనుల అభివృద్ధి కోసం వాటిని సవరించాలని కొండరెడ్డి ల గ్రామాల్లో ఉన్న గిరిజనులకు రోడ్డు కరెంటు సౌకర్యం ఒక నెలలో పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు. సర్వేనెంబర్ 152 లో 3372 ఎకరాల పొలం గిరిజనులకు సమస్యగా ఉన్నందున 15 రోజుల్లో సమస్యను పరిష్కరించాలన్నారు. అలాగే అడవులలో అవసరమైనచోట్ల చెక్కు డ్యాములు నిర్మాణానికి మూడు నెలల్లో ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల కోరిక ప్రకారం మినీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని కోడు పట్టాలు ఉన్నవారికి గిరి వికాసం ద్వారా కరెంటు బోర్లు మాటలు ఇప్పించాలన్నారు.

### పోడు పట్టాలు ఉన్న గిరిజన రైతులకు కరెంటు బోరు మోటారు అందిస్తాం... బి .రాహుల్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి.

పోడుపట్టాలు పొందిన రైతులకు కరెంటు బోరు మోటర్ ఉచితంగా అందించేందుకు ప్రాణాలకు రూపొందిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ అన్నారు. మంగళవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తో పాటు ఆయన గిరిజనులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న గిరిజన నిరుద్యోగ యువత యువకులకు ఐటిడిఏ ద్వారా ప్రత్యేకంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు వినియోగించుకొని పట్టణాల్లో నెలకు రూ.18 నుంచి రూ.20 వేల వేతనంతో ఉద్యోగాలు పొందవచ్చన్నారు. 5 కిలోమీటర్ల రోడ్డు మీద వేసేందుకు డిసెంబర్ అనుమతులు రాగానే నిర్మాణం పూర్తి చేసి తొందర్లోనే బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. భద్రాచలం వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్న గిరిజన సౌకర్యం కోసం ప్రతి నెలలో ఒకసారి దమ్మపేటలో మినీ గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజనుల సమస్యలు పరిష్కరించేదుకు కృషి చేస్తామన్నారు. తన దృష్టికి రావడానికి కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేశామని ఆ బాక్స్ లో సమస్యలతో కూడిన వినతులు వేయాలని తనను సంప్రదించేందుకు గిరిజనులు సోమ గురువారాలలో ఐటిడిఏ కార్యాలయానికి రావచ్చన్నారు. మిగిలిన రోజుల్లో సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఐటిడిఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని అవసరమైన వారు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ,జివిఆర్ ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాదరావు ,దామోదర్ రెడ్డి ఎస్సీ ఎస్పీడీసీఎల్ మహేందర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ ,తాహసిల్దార్ కృష్ణప్రసాద్, ఏటీడీవో చంద్రమోహన్ పలువురు మాజీ సర్పంచ్ లు అధికారులు పాల్గొన్నారు.





## పెద్దమ్మ తల్లి గుడి ఈవో కి గ్రామస్థులు వినతి అందచేత



**పాల్వంచ మార్చి 18(ప్రజా జ్యోతి):** పెద్దమ్మతల్లి గుడి ధర్మకర్తల మండలిలో కేశవపురం,జగన్నాధపురం గ్రామస్తులకి కమిటీలు ఉండే విధంగా ప్రాధా న్యత కల్పించాలని పెద్దమ్మ తల్లి గుడి ఈవో కు గ్రామస్తుల ఆధ్వర్యంలో మం గళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఈవో గంధం నరసిం హారావు స్థానికులంగా స్పందించి మాట్లాడుతూ శ్రీ కనకదుర్గ దేవస్థానం అభివృద్ధిలో గ్రామస్థుల సేవలు కీలకమని,దాదాపు 60 ఏళ్లుగా ఆలయ నిర్మాణం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాల వరకూ గ్రామ ప్రజలు విశేషం గా సహకరిస్తున్నారని గుర్తు చేశారు,అయితే,ఇటీవల ఏర్పాటు చేసిన ధర్మక ర్తల మండలిలో స్థానికులకు ప్రాధాన్యత లేకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు,గ్రామస్తులను విస్మరిస్తూ,ఆలయ అభివృద్ధితో సంబంధం లేని వ్యక్తులను కమిటీ లోకి చేర్చడాన్ని ఖండించారు, ఇరు గ్రామస్తులకు కమిటి లో 50 శాతం ప్రాధాన్యత కల్పించాలని,లేనిపక్షంలో న్యాయం కోసం భవిషత్తులో ఎలాంటి పోరాటానికైనా సిద్ధం అని తెలిపారు,ఈ కార్యక్ర మంలో రవి గౌడ్,రమేష్ నాయక్,గంధం సతీష్,బానోత్ కుమార్, బ్రహ్మ చారి,నాగేశ్వరరావు,లింగయ్య, ఉదయ్, సత్యనారాయణ,నవీన్, భాస్కర్, నరేష్,మహేష్,రాకేష్,రాము, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే గురుకులాల్లో నోటిఫికేషన్ విడుదల




**టేకులపల్లి, మార్చి 18, ప్రజాజ్యోతి:** మహాత్మ జ్యోతి బాపులే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరా బాద్ వారి ఆధ్వర్యంలో బీసీ గురుకులాల్లో(ఇంగ్లీష్ మీడియం కు) 2025-26 విద్య సంవత్స రానికి గానూ 6,7,8,9 తరగతులలో బ్యాక్ లాగ్ సీట్లు భర్తీకి బీసీ, ఎస్సీ, ఎస్టి, ఓసి/ ఈ బీసీ లకు చెందిన విద్యార్ధిని విద్యార్థుల నుం డి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నామని అన్నారు . మార్చి 31 వరకు అప్లై చేసుకోగలరని స్థానిక టేకులపల్లి బాలుర ఎంజేపీటీబీసీడబ్ల్యుఆర్ఎస్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. రవీందర్ తెలిపారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తేదీ:20-04-2025 ఆదివారం నాడు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు జరిగే ప్రవేశ పరీక్షలో కనబరిచిన ప్రతిభ , రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థుల ఎంపి క చేయడం జరుగుతుంది అని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యా ర్థులకు ఒక లక్ష యాభై వేలు, పట్టణ ప్రాంత విద్యార్థులకు రెండు లక్షలు ఆదా యం మించరదన్నారు అని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని, విద్యా ర్థులు బోన ఫైడ్, ఆధార్ కార్డు, ఫోటో పై సంతకం, ఫోన్ నెంబర్, ఈమెయిల్ ఐడి, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ పత్రం ఎట్టి పరిస్థితుల్లో నైనా ఉండా లని వారు తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేయుటకు వెబ్ సైట్ ను సందర్శించి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి- డీఎస్పీ చంద్రభాను



**టేకులపల్లి, మార్చి 18 , ప్రజాజ్యోతి:** సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డ య ల్- 1 0 0 పై అవగాహన కలిగి ఉం డాలని ఇల్లందు డిఎస్పి చంద్రభాను ప్రజలకు సూచించారు. మంగళవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి పాల్గొని మాట్లాడుతూ ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-100కు కాల్ చేయాలని చెప్పారు. అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతు లు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోస పోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవహగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పోగుల సురేష్, కానిస్టేబుల్ హుస్సేన్, రవి, ఉపేందర్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ముస్లింలకు ఇఫ్తార్ విందు



**టేకులపల్లి, మార్చి 18, ప్రజా జ్యోతి :** మండలంలోని సమ్మక్క సారక్క చికెన్ షాప్ యాజమా న్యులైన చిర్రా జాన య్య, కల్లమ్మ దంపతులు మంగళవారం సా యంత్రం మసీదు లో ముస్లిం సో దరులకు ఇఫ్తార్ విం దు ఏర్పాటు చేశారు. ముస్లింలు రంజాన్ సం దర్భంగా పాటిస్తున్న ఉపవాస దీక్షపై అభిమానం తో ప్రతి సంవ త్సరం ముస్లిం సోద రులకు ఇఫ్తా రు విందును ఏర్పా టు చేస్తు న్నా రు. అదే క్రమంలో ఈ సంవత్సరము ముస్లిం సోదరులకు ఇఫ్తా రు విందు ఏ ర్పాటు చేశారని మసీద్ కమిటీ తెలిపింది. ఇఫ్తారు విందు ఏర్పా టుచేసిన దం పతులకు మసీద్ కమిటీ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపాలి

- నేషనల్ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ను కలిసిన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం



**టేకులపల్లి, మార్చి 18,ప్రజాజ్యోతి :** గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపాలి అని నేషనల్ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ ని అశ్వరావుపేటలోని పామాయిల్ గెస్ట్ హౌస్ నందు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన ఉద్యోగుల పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి వివరించారు. సింగరేణిలో గిరిజన ఉద్యోగస్తుల పెండింగ్లో ఉన్నటువంటి సమస్యలపై గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం వారితో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కారమయ్యే విధం గా చర్యలు తీసుకోవాలని వారు కోరా రు. సింగరేణి హెడ్ ఆఫీస్ ఎంట్రన్స్ గేటు ముఖ ద్వారం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఈ సంవత్సరము ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని ఘనంగా ఏర్పాటు చేయాలని వారు కోరారు. అంబేద్కర్ జయంతికి ప్రతి ఏరియా కి 1,50,000 ఇచ్చి ప్రతి ఏరియాలో అంబేద్కర్ జయంతి ఘనంగా ఏర్పాటు చేయించాలని అలాగే సమస్యలపై స్పందించిన నేషనల్ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ ఏప్రిల్ మొదటి వారంలో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయించి గిరిజన ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే సింగరేణి హెడ్ ఆఫీస్ నందు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించి ఈ సంవత్సరం అంబేద్కర్ జయంతి 11 ఏరియాలలో ఘనంగా జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆంగోత్ భాస్కరరావు , జనరల్ సెక్రెటరీ భూక్యనాగేశ్వరరావు, డిప్యూటీ జనరల్ సెక్రె టరీ భూక్య వెంకట్ రామ్, ఎస్సీ అసో సియేషన్ జనరల్ సెక్రెటరీ ఆంథోటి నాగేశ్వర రావు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## నిత్యకల్యాణం నిలిపివేత : ఈఓ రమాదేవి



**భద్రాచలం ,మార్చి 18, ప్రజాజ్యోతి :** శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 30 నుండి 12 ఏప్రి ల్ వరకు నిత్యకళ్యాణం నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈఓ రమాదేవి మంగళవారం ప్రకటనలో తెలిపారు . తిరిగి 13 ఏప్రిల్ నుండి నిత్యకళ్యాణం యధావిధిగా జరుపబడునని అన్నారు .

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- కాంగ్రెస్ యువ నాయకులు చింతిర్యాల అరుణ్ రాజ్



**భద్రాచలం టౌన్, మర్చి 18, ప్రజాజ్యోతి :** భద్రాచలం నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిర్యాల అరుణ్ రాజ్ కోరారు. రాష్ట్రంలోని అయిదు లక్షల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో 6 వేల కోట్ల రూపాయలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం కార్యక్రమాన్ని చేపట్టిందని, నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు https://tgobmmsnew.cgg.gov.in/ లింక్ ద్వారా ఆన్లైన్ చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జూన్ 2 వ తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను ప్రభుత్వం ప్రకటిస్తుందని. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అం దించడానికి ఉద్దేశించిన రాజీవ్ యువ వికాసం కార్యక్రమాన్ని శాసనస భ ప్రాంగణంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఈ పథకం ద్వారా అర్హత ఉన్న వారికి 1లక్ష నుంచి 4 లక్షల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు.

## భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ లో అడ్డంగా దోపిడి

**భద్రాచలం టౌన్, మార్చి 18, ప్రజా జ్యోతి :** భద్రాచలం ఆర్టీసీ బస్ స్టాండ్ లో ఉన్న స్టాల్స్ లో వస్తువులు కొనుగోలుపై ఎంఆర్పీ కంటే అధికంగా వసూలు చేస్తున్నారు. స్టాల్స్ నిర్వాహకులు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయించ కూడదనే రూల్ ఉన్నా ఇష్టారీతిన దండుకుంటున్నారు. ఎండాకాలం కావడంతో లీటర్ వాటర్ బాటిల్ ని 25 రూపాయలకు, 42 ధర ఉన్న మజా బా టిల్ 50, రూపాయలకు, 12కు అమ్మాల్సిన బిస్కెట్ ప్యాకెట్ రూ.20కి అమ్ముతుండటం గమనార్హం. ఆర్టీసీ అధికారులు స్పందించి, బస్టాండ్లలో ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికుడు ఫిర్యాదు చేయగా సదరు స్టాల్ నిర్వాహకులకు ఆర్టీసీ అధికారులు రూ. 500 ఫైన్ వేశారు. కాగా ఆర్టీసీ బస్ స్టాండ్ లోని ఉన్న స్టాలు దక్కించుకోవడానికి తక్కువ కోట్ వేసి ప్రయాణికులను దోచుకుంటున్నా అధికారులు మాత్రం నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారు.

## డైలీ వేజ్ వర్కర్ల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలి

- టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ.రాంబాబు



**ఆళ్ళపల్లి, మార్చి18, ప్రజాజ్యోతి :** గుండాల మండలం ఏ హెచ్ ఎస్ శంభుని గూడెం పాఠశాల ఆవరణలోని మంగళవారం డైలీ వర్కర్ల నిరవధిక సమ్మె శిబిరం ను టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ.రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ని ఆశ్రమ పాఠశాలలో, హాస్టల్స్ లో పని చేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల కు సమాన పనికి సమానవేతనం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుమారు 30 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు ఉన్నారని, వారి న్యాయమైన డిమాండ్ల ను తక్షణమే పరిష్కారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వారికి రావాల్సిన పెండింగ్ బిల్లులు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. డైలీ వర్కర్ల సిబ్బంది సమస్య లతో కూడిన వినతి పత్రము అందచేశారు. మీ సమస్యలను రాష్ట్రశాఖ దృష్టికి తీసుకవెళ్తామని వారికి హామీ ఇచ్చారు. అదే విధంగా డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు తగ్గించే జీవో 64 ను ఉపసంహరించుకోవాలని వారు కోరారు.

## బ్యాటరీ టెస్ట్ నిర్వహణ



**ఇల్లందు, మార్చి 18, ప్రజాజ్యోతి:** భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఆదేశాల మేరకు కాచనపల్లి బాలికల, కిన్నెరసాని బాలుర క్రీడా పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు మంగళవారం ఇల్లందు మండల పరిధిలోని ఏహెచ్ఎస్ బొజ్జాయి గూడెం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనసరి నాగమణి ఆధ్వర్యంలో బ్యాటరీ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ఏటీడీఓ రాధమ్మ వివిధ పాఠశాలల నుంచి బాలురు 51 మంది బాలికలు 45 మంది మొత్తం 96 మంది అయ్యారని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు బ్యాటరీ టెస్ట్ నిర్వహించి క్రీడా పాఠశాలలకు క్రీడాలోని 9 సామర్థ్యాలను పరిశీలించి ఎంపిక చేచేయడం జరుగుతుందన్నారు. గిరిజన విద్యార్థులకు క్రీడా పాఠశాలలో చేరడానికి ఇది ఒక సువర్ణ అవకాశమని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా గిరిజన విద్యార్థులకు ఇంత చక్కటి అవకాశం కల్పించిన భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్పోర్ట్స్ అధికారి బండ రాంబాబు, బుగ్గ వెంకటేశ్వర్లు, హర్ష, మోతిలాల్, శిరోమణి, హైమావతి, రవి, మారప్ప, నాగరాజు, మయూరి, భాను, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయు లు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సందీప్ కుమార్ కు ఘన సన్మానం




**ఇల్లందు, మార్చి 18, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సందీప్ కుమార్ ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాలలో 502 మార్కులు సాధించి మెరుగైన ర్యాంకు సాధించినందున మంగళవారం డిఎస్పి కార్యాలయంలో డీఎస్పీ యన్. చంద్రభాను, ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణలు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పట్టుదల, కృషి, క్రమశిక్షణతో మనిషి తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చని ఇల్లందు ఎస్సై సందీప్ కుమార్ నిరూపించారన్నారు. పోలీసు ఉద్యోగం చేస్తూ కూడా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి గ్రూప్ 1 లో అత్యధిక మార్కులు సాధించడం చాలా అభినందించ దగ్గ విషయమని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, సెల్ ఫోన్, ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడకుండా ఎస్సై సందీప్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని యువత మంచి ప్రవర్తనతో ఉండి ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోని, భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామయ్యకు ఘనంగా నిత్య కల్యాణం



**భద్రాచలం, మార్చి 18, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, అరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహిం చారు. కల్యా ణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## కబ్బాకుల రవిని సన్మానించిన జిల్లా కలెక్టర్

**ఇల్లందు, మార్చి 18, ప్రజాజ్యోతి:** ఇల్లందు మండల స్థాయి ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దిన ముత్తారపు కట్ట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కబ్బాకుల రవి, ఉపాధ్యాయుడు అరేం రవి కుమార్ లను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి, నాగ రాజశేఖర్, ఇల్లందు మండల విద్యాధికారి టివిఆర్ఎన్ స్వామి, జిహెచ్ఎస్ జెబిఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె. లలిత తదితరులు పాల్గొన్నారు.

